ఎడిటర్ : రత్నం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
2 సెప్టెంబర్ 2025
సంపుటి : 14
సంచిక : 3
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కసరత్తు



## 8న ఎన్‌డిఎ ఏంపిలకు ప్రధాని విందు

న్యూఢిల్లీ,
ఉపరాష్ట్రపతి ఎన్నికకు మరికొద్ది రోజులు మాత్రమే ఉండటంతో తమ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే తుది వ్యూహానికి కసరత్తు చేస్తోంది. కూటమికి చెందిన 425 మంది ఎంపీలు హాజరై 100 శాతం ఓటింగ్ జరిగేలా చూసేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతి రాష్ట్రం నుంచి ఎన్డీయే ఎంపీలు తమ ఓటు- హక్కు వినియోగించుకునేందుకు ఢిల్లీకి తీసుకు వచ్చే బాధ్యతను పలువురు మంత్రులు,

-మిగతా 2 లో



## భారత్, రష్యాలది బలమైన స్నేహం

- పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం
- షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడి

న్యూఢిల్లీ,
ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా

-మిగతా 2 లో



# ఆ ఇద్దరే

కేసీఆర్ వెనక గోతులు తవ్వేది

హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు

- కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు
- కేసీఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు
- ఇద్దరి వెనక సీఎం రేవంత్ హస్తం ఉంది
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు.

-మిగతా 2 లో



## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

- ఎగువన వర్షాలతో భారీగా వరదలు
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు

-మిగతా 2 లో



## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

- పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు
- మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు

పాట్నా,
ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం

-మిగతా 2 లో

## కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది



- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఆమె వ్యాఖ్యలతో కాంగ్రెస్‌కు ఏం సంబంధం
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్య

హైదరాబాద్,
కవిత చేసిన ఈ వ్యాఖ్యల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆరా? లేదా హరీశ్ రావా? అనేది తమకు అనవసరమన్నారు. వారి ప్రభుత్వ హయాంలోనే ఈ స్కాం జరిగిందనేది స్పష్టమైందని తెలిపారు. కవిత సైతం ఇప్పుడు అదే చెప్పారంటూ పీసీసీ చీఫ్ కుండ బద్దలు కొట్టారు.

-మిగతా 2 లో

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



- 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు
- సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

న్యూఢిల్లీ,
స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే

-మిగతా 2 లో

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

### మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు


- మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ
- కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,
మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.



మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల

-మిగతా 2 లో



## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

- విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత
- మరో 1500 మంది వరకు క్షతగాత్రులు

కాబూల్,
అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు- ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో

-మిగతా 2 లో

## బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు

### పోస్టర్ విడుదల చేసిన మంత్రులు

హైదరాబాద్
బతుకమ్మ పండుగను అంతర్జాతీయస్థాలిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్‌గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈనెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ,



సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 29న ఎల్బీస్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం అన్నారు పీపుల్స్

-మిగతా 2 లో

ఎడిటర్ : రత్నం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

## కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది

(మొదటి తరువాయి)

మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత..? అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత..? అనేది తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కి చేరిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయినా.. కుటుంబ కలహాలను తమపై రుద్దడం ఏంటంటూ కవితపై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఏమీ తప్పు చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ అనగానే ఎందుకు జంకుతున్నారంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వారు తప్పు చేయక పోతే విచారణ ఎదుర్కోవాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. ఆయనపై అప్పటి సీఎం కేసీఆర్ బాధ్యతగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆ సమయంలోనే కల్వకుంట్ల కవిత సైతం ఎందుకు మాట్లాడ లేదు..? అంటూ టీ-పీసీసీ చీఫ్ సందేహం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్, అనంతరం కవిత అమెరికా పర్యటనకు వెళ్లి ఒక అవగాహన కదుర్చుకొని.. అంతర్గత కలహాలతో హరీష్‌రావును టార్గెట్ చేశారని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. కేసిఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని గతంలో చెప్పిన కవిత.. ఆ దెయ్యాలు హరీశ్ రావు, సంతోష్ రావేనా..? ఇంకా ఎవరెవరు ఉన్నారో స్పష్టం చేయాలంటూ ఆమెను డిమాండ్ చేశారు. కవిత మాటలు నిజమా..? ఆదివారం అసెంబ్లీ మాట్లాడిన హరీశ్ రావు మాటలు నిజమా..? అనేది వారు స్పష్టం చేయాలంటూ పీసీసీ చీఫ్ మహేష్ డిమాండ్ చేశారు. కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని రుజువైందని ఆయన పేర్కొన్నారు.మొదటి దఫా ప్రభుత్వంలో హరీష్ రావు తప్పు చేస్తే కెసిఆర్ ఎందుకు చర్య తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

(మొదటి తరువాయి)

జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల



వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కసరత్తు

(మొదటి తరువాయి)

ఎంపీలపై ఉంచినట్టు- పార్టీ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా దీనికి ఒకరోజు ముందు సెప్టెంబర్ 8న ఎన్డీయే ఎంపీలందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిన్నర్ ఇవ్వనున్నారు. ఓటింగ్ ప్రక్రియపై అవగాహన కోసం ఎంపీలందరికీ మూడు రోజుల పాటు- వర్క్‌షాప్‌ను ఎన్డీయే కూటమి నిర్వహించనుంది. బ్యాలెట్‌ను కరెక్ట్‌గా మార్క్ చేయడం, ఎన్నికల అధికారికి ఇచ్చే పెన్‌ను తప్పనిసరిగా ఉపయోగించడం, చెల్లని ఓట్లకు అవకాశం ఇవ్వకుండా ఏవిధంగా బ్యాలెట్‌ను సరిగా ఫోల్డ్ చేయాలనే దానిపైన వర్క్‌షాప్‌లో వివరిస్తారు. సీక్రెట్ బ్యాలెట్ ఎన్నిక కావడంతో విప్ అనేది వర్తించదు. ఆ దృష్ట్యా చెల్లని ఓట్లను, క్రాస్ ఓటింగ్‌ను నిరోధించడంపై ఎన్డీయే ప్రధానంగా దృష్టి సారిస్తోంది. తమకున్న 425 ఎంపీల బలానికి తోడు అదనపు మద్దతు పొందేందుకు కూడా కూటమి నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అభ్యర్థి గెలుపునకు అవసరమైన మెజారిటీ- మార్క్ 391 ఓట్లు- కాగా, ఎన్డీయేకు 425 ఓట్ల బలం ఉంది. 11 మంది ఎంపీలున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎన్డీయేకు మద్దతు ప్రకటించింది. కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బరిలో ఉండగా, ఆయనపై పోటీ-కి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష

## భారత్, రష్యాలది బలమైన స్నేహం

(మొదటి తరువాయి)

ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## కేసీఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

(మొదటి తరువాయి)

మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

(మొదటి తరువాయి)

అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు- దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు- హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు.

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి తరువాయి)

ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

(మొదటి తరువాయి)

అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు- అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు- సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు-ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు- ఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

(మొదటి తరువాయి)

పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు- ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ- పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు.

## బతుకమ్మ పండుగకు అంతర్జాతీయగుర్తింపు

(మొదటి తరువాయి)

ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మ వేడుకల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రచారం కల్పిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ పండుగ గురించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి దేశవిదేశాలకు తెలిసేలా చేస్తామన్నారు. పర్యాటకశాఖ, మహిళలను భాగస్వామ్యం చేస్తూ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. అలాగే పండగ నిర్వహణకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న పిఎసిఎస్





**వ్యవసాయ అధికారి ముందే అధిక ధరలకు విక్రయం**
**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**
**రైతులను నట్టేట్ట ముంచుతున్న పిఎసిఎస్**
**ప్రభుత్వానికి ముందు చూపు లేక యూరియా కొరత**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య**

**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 1,(తరంగాలు):** యూరియా కొరతతో ఒక దిక్కు రైతులు ఇబ్బంది పడుతుంటే, ఇదే అదునుగా చూసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యూరియాను అధిక ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్టు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం దగ్గర యూరియా కోసం వచ్చిన రైతుల దగ్గరికి పార్టీ కార్యకర్తలతో కలిసి రైతు బాధలను అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో విఫలమైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వలన రైతాంగానికి వరి నాట్లకు, పత్తికి సరిపడా యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించి రైతులకు యూరియా అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక సహకార సంఘం విక్రయ కేంద్రంలో వ్యవసాయ అధికారి ముంగటనే రైతులకు యూరియాను అధిక ధరకు అమ్మడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారి ముంగట పిఎసిఎస్ సిబ్బందిని యూరియా బస్తా ఎంత కమ్ముతున్నారని అడగగా, పిఎసిఎస్ సిబ్బంది 290 కి అమ్ముతున్నట్లు వ్యవసాయ అధికారి ముంగటనే చెప్పడం జరిగింది. వ్యవసాయ అధికారి ఉండడమే భయం కూడా లేకుండా పిఎసిఎస్ సిబ్బంది ధైర్యంగా 290కే అమ్ముతున్నామని చెప్పడం, అధికారుల కనుసైలలోని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. గత రెండు నెలల నుంచి ప్రాథమిక సహకార సంఘంలో అధిక ధరలకు సూర్య విక్రయిస్తున్నట్లు తెలియజేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ ప్రాథమిక సహకార సంఘంపై విచారణ చేపట్టి అధిక ధరలకు విక్రయిస్తున్న పిఎసిఎస్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య.

# చెరువు కాదు.. పాఠశాల!




**చిన్న వర్షానికే.. చెరువును తలపిస్తున్న ప్రభుత్వ పాఠశాల ఆవరణ .**
**వర్షం నీటితో నిండి ఉన్న ఎర్రగడ్డ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ.**
**ప్రభుత్వ పాఠశాలలో చదివేది వెనుకబడిన కులాలకు సంబంధించిన పిల్లలు కాబట్టి ఎవరూ పట్టించుకోరు**
**నిత్యం బురదలో ఉంటూ అనారోగ్యం పాలవుతున్న పేద విద్యార్థుల చదువులు ముందుకు సాగేది ఎలా.?**
**రాజకీయ నాయకులకి ఎన్నికల సమయంలో తప్ప ఇలాంటి సమయాలలో పేదలైన పేదల పిల్లలైనా కనిపించరు.**


**పాలేరు ఆర్సీ,01 సెప్టెంబర్ (తరంగాలు).** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో తెల్లవారుజామున కురిసిన వర్షానికి ప్రభుత్వ పాఠశాల ఆవరణ చెరువును తలపిస్తుంది. మొత్తం వర్షం నీటిలో నిండిపోయి ఉంటుంది.




ప్రస్తుతం తరచూ వర్షాలు పడుతుండటంతో ఆవరణ మొత్తం వర్షం నీటిలోనే దర్శనం ఇస్తుంది. దీనికి తోడు పచ్చగడ్డి కూడా మొలిచి ఉండటంతో దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యానికి గురి అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారం చేస్తూన్న .ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకొని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# మెడికల్ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**రాష్ట్ర మంత్రులచే మెడికల్ కళాశాలలో బాయ్స్ & గర్ల్స్ హాస్టల్ భవనాల ప్రారంభోత్సవం....**
**250 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**





**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్.01, తరంగాలు:** మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ,జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు అందరూ హాజరై రేపు జరగబోయే అభివృద్ధి పనులకు విజయవంతం చేయాలని కోరుతున్నాను.మహబూబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన హాస్టల్లో ప్రారంభోత్సవ ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని ముఖ్య అతిథులు ప్రసంగిస్తారని. గత ప్రభుత్వంలో రాజకీయాల లబ్ధి కోసం మెడికల్ కాలేజీని ఏర్పాటు ముందుకు తీసుకొచ్చారని, కాని విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోలేదు. కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో భవిష్యత్ తరాలకు వైద్యులుగా రావాల్సిన మెడుగోలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు..కనీసం మెడికల్ విద్యార్థులకు తరగతి గదులు లేకపోవడం మనకు అర్థం చేసుకోవచ్చు...
రేవంత్ సర్కార్ ఏర్పడ్డ తర్వాత ముసు పెన్నడలేని విధంగా విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని.
అంతేకాకుండా పేద విద్యార్థుల కోసం గురుకులాల్లో డైట్ మెస్ ఛార్జింగ్ పెంచి పేద విద్యార్థుల విద్యకు పక్షపాతిగా రేవంత్ సర్కార్ అండగా నిలుస్తుంది. విద్యతోనే సమ సమాజ అభివృద్ధికి జరుగుతుందని దృఢ సంకల్పంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముందు ఉంచుతున్నారని అన్నారు.
గతంలో మెడికల్ కాలేజీలో వసతులు లేక పోవడంతో మెడికల్ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం కోసమని నా వంతుగా హాస్టల్ భవనాలను వీలైనంత త్వరగా పూర్తి చేయించి నా వంతుగా కృషి చేశానని.ఇంకా అసంపూర్తిగా ఉన్న మెడికల్ కళాశాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకొస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.గత రెండు నెలల క్రితం ఏడుగురు మంత్రులు 400 కోట్ల రూపాయలతో మానుకోట అభివృద్ధికి కేటాయించి మహబూబాబాద్ నియోజకవర్గానికి పక్షపాతిగా కృషి చేస్తున్నారని అన్నారు.మెడికల్ కళాశాల విద్యార్థులు వైద్య విద్యపై శ్రద్ధతో బాగా చదివి ఆరోగ్యకరమైన సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.నియోజకవర్గంలో ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని ఈ సందర్భంగా తెలియజేశారు..మానుకోట నియోజకవర్గమై దేవాలయం..మానుకోట నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళు.నా మనుకోటను బంగారు కోట గా తీర్చిదిద్దే బాధ్యత నాదే అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైద్య అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం

**తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మంత్రివర్గానికి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు**
**కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులుగా బెజవాడ శ్రీకాంత్.**



**పాలేరు ఆర్సీ,01 సెప్టెంబర్ (తరంగాలు )** పంచాయతీల్లో రిజర్వేషన్లలో గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 (ఎ)కు సవరణ బిల్లు మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు. కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో ఆమోదం పొందాయి. దీని ద్వారా రిజర్వేషన్లలో స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ జీవో తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయం పట్ల బీసీ లందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు. బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు.కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ప్రజలంతా పాలేరు నియోజకవర్గ ప్రజలుఅండగా ఉండాలని అన్నారు.

# చల్లా పరామర్శ..



**పరకాల సెప్టెంబర్ 01 తరంగాలు:** పరకాల పట్టణంలో ఇటీవల మృతి చెందిన పూజారి సాంబయ్య, అల్లె సారయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి...

**-2004 సెప్టెంబర్ 1 నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీ పి ఎస్) అమలు చేస్తున్న ప్రభుత్వాలు**
**-సీ పి ఎస్ రద్దుచేస్తానని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ని మరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-తక్షణమే సిపిఎస్ ని రద్దు చేయాలని డిమాండ్....**
**-తెలంగాణ ప్రోగ్రోసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్.**



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్. 01,తరంగాలు:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వలన సుమారు 35 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం ఆర్థిక భద్రత,భరోసా కరువైందని, వారి భావి జీవితం గందరగోళంగా, అయోమయంగా మారిందని, కావున ప్రభుత్వం దీనిని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వం లో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో, అలాగే ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత నియామకం ఐన ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తిస్తుందని ఆయన అన్నారు.ప్రతినెలా ఉద్యోగి తన జీతంలో 10%ఇవ్వగా అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా జమ చేస్తుందని,ఈ నిధులను పెన్షన్ ఫండ్ మేనేజర్లు షేర్లు, బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు వంటి పెట్టుబడుల్లో వినియోగిస్తారని,ఇలా ఉద్యోగి, ప్రభుత్వం కలిపి పెట్టిన పెట్టుబడులపై వచ్చే లాభం ఆధారంగా ఉద్యోగులకు పెన్షన్ ఇస్తారని,కానీ ఇది గ్యారెంటీ కాదని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు,కార్యదర్శి వీసం నర్స య్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, మోహన్ కృష్ణ, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, భూక్య శ్రీను, సురేష్ కుమార్,బిజయ్,కళ్లెం వీరారెడ్డి, స్వరూప, ఏ. రమాదేవి, తదితరులు పాల్గొన్నారు

# పట్టాదార్ పాసుబుక్ నెంబర్ ఆధారంగా యూరియా బస్తాల పంపిణి

ఇక టోకెన్ విధానం ఉండదు

రైతులు అధైర్య పడవద్దు విడతల వారీగా యూరియా పంపిణీ జరుగుతుంది

మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 01, తరంగాలు:** కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మాట్లాడుతూ, గౌరవ జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ మహబూబాబాద్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు,ఇప్పటినుంచి రైతుబంధు పోర్టల్ నుండి రెవెన్యూ గ్రామాల వారీగా రైతుల రైతులకు యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.మండలానికి యూరియా అలాట్మెంట్ అయిన తర్వాత మండల వ్యవసాయ అధికారి రెవెన్యూ గ్రామాల వారిగా సొసైటీ పరిధిలో ఉన్న, రెవెన్యూ గ్రామాలకు, విడతలవారీగా యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు,రైతుబంధు పోర్టల్ లో డౌన్లోడ్ చేసినటువంటి పట్టాదార్ పాస్బుక్ సీరియల్ నెంబర్ ఆధారంగా, జాబితా లో మొదటి సీరియల్ నెంబర్ నుంచి నుంచి చివరి సీరియల్ నెంబర్ వరకు,విడుదలవారీగా పంపిణీ కార్యక్రమం చేపడతామని మండల వ్యవసాయ అధికారి కేసముద్రం తెలిపారు.ఈ విధంగా పట్టాదార్ సీరియల్ నెంబర్ ఆధారంగా ఆ రెవెన్యూ గ్రామానికి అలాట్ అయినటువంటి రైతుల జాబితాను పంపిణీకి ముందు రోజు ఆ రెవెన్యూ గ్రామ పంచాయితీ ఆవరణలో డిస్ప్లే చేయడం జరుగుతుంది. ఆ రెవెన్యూ గ్రామంలో అలర్ట్ అయినటువంటి రైతులు తమ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ తో తమకు కేటాయించిన ప్రాథమిక వ్యవసాయ సంఘం గాని, ప్రైవేటు డీలర్ వద్ద తమ యొక్క ఆధార్ కార్డును సమర్పించి, ఈ పాస్ మెషిన్ ద్వారా బయోమెట్రిక్ ద్వారా యూరియా పొందాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తెలిపారు.

**గమనిక:**

రైతు సోదరులకు రెవెన్యూ గ్రామాల వారిగా పట్టాదార్ పాస్ బుక్ ఆధారంగా, ఇకనుంచి పంపిణీ కార్యక్రమం ఉంటుందని, టోకెన్ విధానం ఉండదని, యూరియా కోసం, ఇకనుంచి మండల కేంద్రానికి గాని, రైతు వేదిక వద్ద రైతులు టోకల కోసం రావద్దని, రెవెన్యూ గ్రామాల వారిగా మాత్రమే పంపిణీ కార్యక్రమం ఉంటుంది కాబట్టి, రైతు సోదరులు గమనించగలరని మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న,తెలిపారు.విడతలవారీగా మండలానికి యూరియా వస్తుంది కాబట్టి రైతు సోదరులు గమనించి ఎవరు అధర్ కార్డు జిరాక్స్ లు తీసుకొని రావద్దని వారు సూచించారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**నడికూడ,సెప్టెంబర్ 01, తరంగాలు:** నడికుడ మండలంలోని కంటాత్మకూరు,ధర్మారం,ముస్త్యాలపల్లి,చౌటుపర్తి గ్రామాల్లో వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు చింతిరెడ్డి వెంకట్రాం రెడ్డి,దూలం రమేష్, బందెల కాంతలక్ష్మి,వేల్పుల శృతి కుటుంబాలను సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తలు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి





పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, సెప్టెంబర్ 01, తరంగాలు:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదని, ఆ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టే రోజులు దగ్గరపడ్డాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని ఆత్మకూర్,దామెర మరియు గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన గ్రామ పార్టీ సమావేశాలపై గ్రామాల వారీగా వారు సమీక్షించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టే ఎవ్వరినీ వదలబోమని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో ముందుకుసాగి విజయకేతనం ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామాల్లో అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఆత్మకూర్, దామెర,గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి గణపతి మండపంలో మహా అన్నదానం







కేసముద్రం, మహబూబాబాద్,ప్రతినిధి, సెప్టెంబర్, 01, తరంగాలు: సోమవారం శ్రీ సాక్షి గణపతి యూత్ చే నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిత్య అన్నదానం కార్యక్రమానికి కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో గణనాధుని దర్శించుకున్న ఓబిసి సేల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వీరు నాయక్, మాజీ సర్పంచ్ హరినాయక్, దన్నసరి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ బాలు నాయక్, పాల్గొనడం జరిగింది. అనంతరం మేకల వీరన్న యాదవ్ వీరు నాయక్ మాట్లాడుతూ సాక్షి గణపతి మండపంలో ఏర్పాటు చేసినటువంటి వినూత్నమైన కటౌట్ వాహనదారుల మేలుకోరే కొటేషన్ ఒక తల పోతే రెండో తల పొందలేరు ఆ గణనాథుడు వాహనదారులను హెచ్చరిస్తున్నట్టుగా బ్యానర్ ఏర్పాటు చేయడం చాలావరకు ఆకట్టుకుంటుందని ఈ బ్యానర్ చూసిన వాహనదారులలో ఎంతో కొంత చైతన్యం కలుగుతుందని బ్యానర్ ఏర్పాటుచేసిన సాక్షి గణపతి మండపం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ మహిళా ప్రెసిడెంట్ ప్రభు రాణి, శీలం సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 01, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లోని కేసముద్రం విలేజ్ మున్నూరు కాపు కుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..మున్నూరు కాపు సంఘ మండల అధ్యక్షుడు కముటం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంగం సభ్యుల సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా కముటం శ్రీరంగం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఉపఅధ్యక్షులు గా చిట్ల సంపత్, గుండు దామోదర్. ప్రధానకార్యదర్శి గా గుండు గోపాల్ సహాయ కాయదర్శి గా మాసాడి అశోక్, కోశాధికారి ఆకుతోట శివకృష్ణ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి లక్కకుల నరసయ్య, కముటం స్వామి, మాసాడి శ్రీను, కముటం పెద్ద స్వామి, కముటం శ్రీధర్, కముటం శ్యామ్ కుమార్, ఉప్పునూతల రమేష్, కముటం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ తేదీ నుంచి సొసైటీలు సబ్ సెంటర్లలో యూరియా పంపిణీ

– మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి




**పాలేరు ఆర్సీ,01 సెప్టెంబర్ ( తరంగాలు)** కూసుమంచి మండలంలోని రైతులందరికీ సెప్టెంబర్ 3 బుధవారం నుంచి సొసైటీలు, సబ్ సెంటర్లనందు యూరియా పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి తెలిపారు. సోమవారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో పలు వివరాలు వెల్లడించారు. జక్కేపల్లి, చేగోమ్మ, కల్లూరుగూడెం సొసైటీలు, కొత్తగా ఏర్పాటు చేసిన సొసైటీ సబ్ సెంటర్ల నందు యూరియా పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. రైతులు యూరియా కోసం వచ్చేటప్పుడు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. భూమి ఉన్న రైతు వచ్చినట్లయితే ఈపాస్ మిషన్లో వేలిముద్ర ద్వారా యూరియా ఇవ్వబడుతుందని, ఒకవేళ అట్టి రైతు రాలేని పక్షంలో కుటుంబ సభ్యులను పంపిస్తే వారి మొబైల్ కి వచ్చే ఓటీపీని వెంటనే చెప్పే విధంగా చూసుకోవాలని లేదా వారి మొబైల్ నైనా వచ్చిన వారికి ఇచ్చి పంపించాలి. రైతులు కచ్చితంగా గుర్తించవలసిన విషయం ఏంటంటే క్రింద సూచించిన విధంగా ఆయా గ్రామాల రైతులు కచ్చితంగా సూచించబడిన సెంటర్ వద్ద మాత్రమే యూరియాను తీసుకోవాలి. వేరే సెంటర్ కి వెళ్తే యూరియా ఇవ్వబడదు కావున రైతులు గమనించగలరు. చేగొమ్మ సెంటర్ నందు చేగొమ్మ, ముత్యాలగూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులు, జీళ్లచెరువు గ్రామపంచాయతీ నందు జీళ్లచెరువు, కేశవాపురం, మునిగేపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు, పోచారం పాత గ్రామ పంచాయతీ సెంటర్ నందు పోచారం, కిష్టాపురం గ్రామాలకు సంబంధించిన రైతులకు, జక్కేపల్లి సెంటర్ నందు జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామాలకు సంబంధించిన రైతులకు, జుజ్జులరావుపేట గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు జుజ్జులరావుపేట, మల్లాయగూడెం గ్రామపంచాయతీల రైతులకు, పెరికసింగారంలోని సొసైటీ గోడౌన్ నందు పెరికసింగారం, గోరీలపాడుతండా, అజ్మీరా హిరామాన్ తండా రైతులకు,గట్టుసింగారంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు గట్టుసింగారం, లింగారం తండా, మల్లేపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు,ఈశ్వరమాదారంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈశ్వరమాదారం, మంగలి తండా, రాజుపేట, రాజుపేట బజార్ గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, పాలేరులోని పాత గ్రామపంచాయతీ భవనం నందు పాలేరు, నరసింహుల గూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, నాయకన్ గూడెంలోని గ్రామపంచాయతీ భవనం నందు నాయకన్ గూడెం, భగత్వీడు గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు, చౌటపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో చౌటపల్లి, బోడియా తండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, గైగొల్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి సమీపంలో గల డోర్ నెంబర్ 1-12 నందు గైగొల్లపల్లి, లాల్ సింగ్ తండా, సంధ్యాతండా గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు, కొత్తూరులోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు కొత్తూరు, ఎర్రగడ్డతండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకుగురవాయిగూడెంలోని వాటర్షెడ్ భవనం నందు గురువాయిగూడెం, ధర్మతండ, గంగబండతండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, కూసుమంచిలోని సొసైటీ కార్యాలయం నందు కూసుమంచి, తుర్కగూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, లోక్యతండాలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు లోక్యతండా, కోక్యతండ గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు నేలపట్లలోని పాత లైబ్రరీ భవనం నందు నేలపట్ల, అగ్రహారం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు యూరియా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అమెరికా వాషింగ్టన్ డీసీలో గ్లోబల్ మున్నూరుకాపు మహాసభ









## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్, సెప్టెంబర్ 01,తరంగాలు :** బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రకటించి, మేనిఫెస్టోలో పెట్టి, పలుమార్లు ఊదరగొట్టి, ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో పొందుపర్చకుండా రిజర్వేషన్స్ అమలు సాధ్యం కాదని తెలిసి కూడా ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ మభ్యపెట్టిందని ఆయన మండిపడ్డారు.గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన అమెరికాలోని లీస్ బర్గ్ వద్ద మహాసభ (కన్వెన్షన్) ఏర్పాటైంది.ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ సభకు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం రాత్రి (ఇండియా లో సోమవారం ఉదయం) మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ మున్నూరుకాపుల జనాభాను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి చూపడమే కాక మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మన మున్నూరుకాపు ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ ను వెంటనే మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.మున్నూరుకాపులం సమాజానికి పెద్ద దిక్కుగా ఉంటూ కాపు కాసే వారమని, రైతుబిడ్డలమని, పదిమందికి అన్నం పెట్టే అన్నదాతలమన్నారు.మనం ఇటువంటి మంచి సభల ద్వారా మరింత సంఘటితమవుతూ ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారం వైపు పయనిద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.ఈ విషయంలో మనం పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుద్దామని,2019లో ఆయన పార్టీ ఒకే ఒక్క సీటు గెలిచినా కూడా నిరాశ చెందకుండా ముందుకు సాగుతూ 2024లో పోటీ చేసిన అన్ని సీట్లను జనసేన గెల్చుకున్నదన్నారు.విదేశాలలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు గత ఎన్నికల సందర్భంగా తమ తమ స్వస్థలాలకు వెళ్లి ప్రచారంలో చురుకైన పాత్ర పోషించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అదేవిధంగా మన తెలంగాణ బిడ్డలు వీలు చూసుకుని స్వగ్రామాలను సందర్శిస్తూ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనాలని,ఆసక్తి ఉన్న వాళ్లు ఎన్నికల్లో పోటీ చేయాలని ఎంపీ వద్దిరాజు దిశానిర్దేశం చేశారు.మున్నూరుకాపులం ఆర్థికంగా ఎదిగేందుకు తమ పిల్లలను బాగా చదివించాలని,గుజారాతీలను ఆదర్శంగా తీసుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని సలహానిచ్చారు.తాను 30 ఏండ్ల కిందట గాయత్రి గ్రానైట్స్ కంపెనీ స్థాపించి కష్టపడుతూ అంచెలంచెలుగా ఎదిగి 2వేల మందికి ఉద్యోగాలిచ్చానని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఢిల్లీలోని జాతీయ పోలీస్ మెమోరియంలో నెలకొల్పిన 370 టన్నుల మ్యాన్యుమెంట్,కర్తవ్యపథ్ లో ప్రతిష్ఠించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు బ్లాక్ గ్రానైట్ అందించానన్నారు.మాజీ మంత్రి కే.టీ.రామారావు ఐటీ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని,3 నెలల కిందట డల్లాస్ నగరంలో బీఆర్ఎస్ సభ జరిగినప్పుడు ఆయనపై అభిమానంతో వేలాది మంది యువకులు హాజరైన విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అమెరికాకు వచ్చే,వచ్చిన యువతకు తలెత్తే ఇబ్బందులను పరిష్కరిస్తూ కొండంత అండగా నిలవాలని గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్,ఆప్తా, నాట్స్,ఆటా సభ్యులను ఎంపీ రవిచంద్ర కోరారు.ఇమ్మిగ్రేషన్,వీసా విషయాలలో,చిరు వ్యాపారులు,పేద విద్యార్థులకు ఇక్కడ స్థిరపడిన మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇక్కడి ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగాలు రాక, కోల్పోయిన వారికి ఆశ్రయం కల్పించేందుకు వాషింగ్టన్,చికాగో, న్యూయార్క్, న్యూజెర్సీ,లాస్ ఏంజిల్స్ వంటి నగరాల శివార్లలో భూములు కొని భవనాలు కట్టాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సూచించారు.విదేశాలలో ఇబ్బందులకు గురైన తెలంగాణ బిడ్డలకు తనతో పాటు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎంపీ వద్దిరాజు భరోసానిచ్చారు.దేశమంతా కూడా ఇప్పుడు బీసీ వాదం బలంగా వినిపిస్తున్నదని, మున్నూరుకాపులం ఎవరి కంటే కూడా తక్కువ కాదని,ఇతరులను కించపర్చకుండా కలుపుకుంటూపోతూ నాయకత్వం వహించాల్సి ఉందన్నారు.మున్నూరుకాపులతో పాటు బీసీలను మరింత చైతన్య పర్చేందుకు,సంఘటితం చేసేందుకు ఈ మహాసభను ఏర్పాటు చేసిన రజనీకాంత్,వెంకట్,వారి మిత్ర బృందాన్ని ఎంపీ వద్దిరాజు అభినందించారు.అమెరికాలోనే కాకుండా ఇతర దేశాలలో స్థిరపడిన మీరంతా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇండియా మొత్తానికి ఉపయోగపడాలని, బహుజనుల అభ్యున్నతి కోసం సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు. బతుకమ్మ,దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది పండుగలను మరిపించే విధంగా ఉల్లాసభరిత వాతావరణంలో ఈ మహాసభ జరిగిందని, రుచికరమైన మన తెలంగాణ వంటకాలతో కడుపునిండా భోజనం చేశామన్నారు.ఈ సందర్భంగా మహాసభ నిర్వాహకులు ఎంపీ రవిచంద్రను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను ప్రదానం చేశారు.అంతర్జాతీయ షూటింగ్ పోటీలలో ప్రతిభాపాటవాలు చాటుతూ సిల్వల్ మెడల్స్ గెల్చుకున్న పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన ను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి, జ్ఞాపికను ప్రదానం చేశారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన ఈ మహాసభలో ఇండియాలోని పలు రాష్ట్రాలు,అమెరికా,కెనడా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా,ఖతర్ తదితర దేశాలలో నివసిస్తున్న వందలాది పాల్గొన్నారు.మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,ప్రముఖ సినీ గేయ రచయిత,ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్,సుంకర బాలకిషన్,చల్లా హరిశంకర్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,కొండా దేవయ్య,ప్రముఖ ఇంద్రజాలకులు సామల వేణు,చల్లా స్వరూపరాణి, మిరియాల రాఘవరావు, డాక్టర్ శివప్రసాద్,రాజలింగోళ్ల శృంగాద్రి కుమార్,గంగవ్వ,జయశ్రీ, తదితర ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు.ఈ మహాసభ సందర్భంగా వేసిన రంగురంగుల ముగ్గులు (రంగవల్లులు)అందరిని ఆకర్షించాయి, ఏర్పాటు చేసిన సింగీత విభావరి, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.

# దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

**జఫర్ గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 1,(తరంగాలు):** ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల దాతృత్వంతో విద్యార్థులకు అనేక సేవలు అందుతున్నాయని,అదే కోవలో హిమ్మత్ నగర్ హై స్కూల్ ఉపాధ్యాయులు విశాల హృదయంతో విద్యార్థులకు తాగునీరు సౌకర్యం కల్పించడం హర్షదాయకమని హిమ్మత్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్ అన్నారు. సోమవారం మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక సౌజన్యంతో సమకూర్చిన రూ.30వేల విలువైన వాటర్ ప్యూరిఫయర్ ను తాటికాయల అశోక్, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ రాపర్తి రమ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించగాముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ




సర్పంచ్ తాటికాయల అశోక్ మాట్లాడుతూ పాఠశాల లోని ఉపాధ్యాయులు పెద్ద మనసుతో మా గ్రామ విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ముప్పై వేల రూపాయల విలువైన వాటర్ ప్యూరిఫయర్ ను పాఠశాలకు బహుకరించడం ఎంతో గొప్ప విషయం అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రాపర్తి రమ మాట్లాడుతూ తాను చైర్మన్ గా ఉన్న కాలంలో ఇంత విలువైన బహుమతిని పాఠశాలకు ఉపాధ్యాయులు సమకూర్చడం సంతోషంగా ఉందని అన్నారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల బృందం బోధనలో నిష్ణాతులే కాకుండా దాతృత్వంలో కూడా ముందుంటారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తాగునీటి సౌకర్యం కోసం ఒక గంటకు 100లీటర్ల నీటిని ప్యూరిఫై చేసే వాటర్ ప్యూరిఫయర్ ను లాంఛనంగా అశోక్,రమ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి కవిత, కడారి వసంత, గాదె వెంకటస్వామి, వెంగల జితేందర్, దామెర ఉపేందర్, మోదుగ వనజాత, పొరిక మంజుల, భూక్యా వంశీకృష్ణ, దీకొండ మాధవి,మామూనూరి ప్రశాంత, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



**మిర్యాలగూడ ఆర్సీ,సెప్టెంబర్ 01,తరంగాలు:** మిర్యాలగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో చిన్నపిల్లలు ఏర్పాటు చేసుకొన్న లంబోదర కమిటీ, వినాయక నిమజ్జనం వాడపల్లిలో చేశారు. చిన్నపిల్లల్లో వినాయక చవితి నిర్వహించాలనే ఉత్సుకత పట్టణంలోని పెద్దలందరికీ ఉత్సాహాన్ని కలిగించింది. చిన్నపిల్లల్లో ఇలాంటి ఆధ్యాత్మిక భావన కలిగి, వినాయక చవితి చేయాలనే భావన రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ నిమజ్జనంలో లంబోదర కమిటీ సభ్యులు, వేదస్య,శాన్వి,లిఖిత,మల్లికా లాస్య,విజయ,ఝాన్సీ,కవిత,రిషి,అరవింద్ లు పట్టణంలోని పెద్దలు దైద శ్రీనివాస్, నందిపాటి నరేష్, దైద గోపి,బంటు మహేష్, దైద కిరణ్ కుమార్, పాల్వాయి వెంకట్, దైద శ్రీకాంత్, బొల్లంపల్లి వెంకన్న, దైద సాయి, దైద సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 01,తరంగాలు :** సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్‌లో ఎంపీల మద్దతు కోసం పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ పరిరక్షణ పట్ల స్పష్టంమైన అవగాహన కలిగిన సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి అభ్యర్థిగా, కూటమికి ట్రంప్ కార్డుగా నిలుస్తున్నారని అన్నారు.

# ఆడబిడ్డల పోరు గడ్డ ఓరుగల్లు

-వరంగల్లో తొలి బతుకమ్మ వేడుకలు స్వాగతనీయం

-రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హాజారే మంగమ్మ వంటి ధీనవనితలొచ్చిన నేల ఓరుగల్లు

-నేను, మంత్రి సీతక్క, టూరిజం ఎండీ క్రాంతి ముగ్గురం మహిళమే

-వరంగల్‌లో టూరిజం శాఖ తొలి బతుకమ్మ వేడుకను విజయవంతం చేస్తాం

-పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్, సెప్టెంబర్ 01,తరంగాలు:** ఆడబిడ్డల పోరుగడ్డ... వరంగల్ లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో తొలి బతుకమ్మ వేడుకలు నిర్వహించడం స్వాగతనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హాజారే మంగమ్మ వంటి ధీనవనితలు వచ్చి నేల ఓరుగల్లు అని ఆమె పేర్కొన్నారు. అటువంటి వరంగల్ జిల్లాలో టూరిజం శాఖ నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను మొదటిసారిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం ప్రశంసానీయమని చెప్పారు. సోమవారం తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, టూరిజం కార్పొరేషన్ ఎండీ వల్లూరి క్రాంతి, సాంస్కృతిక విభాగం సంచాలకులు మామిడి హరికృష్ణ, బతుకమ్మ పండుగ నిర్వాహకురాలు దిల్లీశ్వరి పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ?పూలతో దేవున్ని కొలిచే ఈ పండుగ ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేకత అని చెప్పుకొచ్చారు. ?బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదని, ఇది తెలంగాణ ఆత్మగౌరవ వేడుక అని సురేఖ వివరించారు. ?మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండే, సమాజాన్ని, కుటుంబాలను కలిపే పండుగ అని చెప్పారు. ?ప్రకృతి, పర్యావరణం, పూలతో మన బంధాన్ని ప్రతిబింబించేలా సంబరాలు చేస్తామన్నారు. ?ప్రతి తెలంగాణవాసి గుండెల్లో పూల పరిమళంలా నిలిచేలా ఉత్సవం చేస్తామన్నారు. మహిళలకు అత్యంత ప్రత్యేకమైన ఈ పండుగలో, ఎంగిలి పూలతో ప్రారంభించి తొమ్మిది రోజులు తీరొక్క పువ్వుతో బతుకమ్మ పేర్చి ఘనంగా జరుపుకుంటారన్నారు. బాధలను మరిచి, బంధువులతో కలిసి పాటలు పాడుతూ, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా సాగే పండుగ బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మ పండుగను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.

ఎడిటర్ : రత్నం నారరాజు
జాతీయ దిన పత్రిక తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# గణనాథుని కృప ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలి

## కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం








**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 01,తరంగాలు :** గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని వేడుకున్నట్లు కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఫిరంగి గడ్డ వద్ద సహారా యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు ఫిరంగి గడ్డ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్టించిన గణేష్ మండపాల వద్ద వేద పండితులు కలకోట గోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద వేద పండితులు దేవేంద్ర చారి ఆధ్వర్యంలో నిర్వహించిన విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులు ఎల్లవేళలా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులపై మరియు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ముగిసేవరకు అంగరంగ వైభవంగా, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ పూజ కార్యక్రమంలో ద్రోపతి శ్రీనివాస్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, గణపతి ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు పూజారి రఘు, ఎల్లగౌడ్, జూలూరి రవి, రమేష్, పూజారి రమేష్, నరేష్, సురేష్, గాండ్ల కుమార్, గుండె రవి, నక్క రాజు,చిదిరాల ఎల్లగౌడ్,పూజారి శ్రీనివాస్, జూలూరి శ్యామ్, పొన్నం వేణు,పూజారి సోమయ్య, బక్కతట్ల రాజు యాదవ్, శ్రీనివాస్,నిమ్మాని సోమేశ్వర రావు, తుమ్మల విజయ్, రమేష్, రామకృష్ణ, సాయి, పల్లె శ్రీను, మల్లెపాక అనిల్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

**ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు**



పరకాల టౌన్, సెప్టెంబర్ 01, తరంగాలు : పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా పరకాల క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శోదా అనిత రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్, వివిధ మండలాల మాజీ ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం.

**కూసుమంచిమాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు**

**తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మంత్రివర్గానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు**



**పాలేరు ఆర్సీ, 01 సెప్టెంబర్ (తరంగాలు)** పంచాయతీల్లో రిజర్వేషన్లలో గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 (ఏ)కు సవరణ బిల్లు మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు. కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో ఆమోదం పొందాయి. దీని ద్వారా రిజర్వేషన్లలో స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తూ జీవో తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పట్ల బి సి లందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు. బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ప్రజలంతా పాలేరు నియోజకవర్గ ప్రజలుఅండగా ఉండాలని అన్నారు.

# కేసీఆర్,హరీశ్ రావులకు ఇక మిగిలింది జైలే... బెయిల్ కాదు!

**టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరిక**



**హైదరాబాద్, సెప్టెంబర్ 01,తరంగాలు :** కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి, లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్, హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులకు ఇక మిగిలింది జైలు మాత్రమేని, బెయిల్ కాదని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. ఈ కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించడం ద్వారా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసాధారణమైన నిర్ణయం తీసుకున్నదన్నారు. కేసీఆర్ కుటుంబీకులు దోచుకున్న లక్ష కోట్లను తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టం కింద తిరిగి వసూలు చేస్తుందన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలోనే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఈ హామీచ్చారని గుర్తు చేశారు.
కాళేశ్వరంలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా తెలంగాణ కాంగ్రెస్ కుటుంబమంతా ఒక్కటై పోరాడి విజయం సాధించిందని బండి సుధాకర్ గౌడ్ అన్నారు. ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ కాంగ్రెస్ నేతలంతా కాళేశ్వరంలో జరిగిన అవినీతి వ్యతిరేక పోరాటంలో ఐక్యంగా నిలిచారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్, హరీశ్ రావులు ఏ తప్పు చేయకుంటే.. స్టే కోసం కోర్టును ఆశ్రయించడం ఎందుకు? అని బండి సుధాకర్ గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పకుండా కోర్టుకు వెళ్లడంతోనే వాళ్ల అవినీతి వెల్లడవుతున్నదన్నారు. కాళేశ్వరం అవినీతి ఎంత దాచిపెట్టినా దాగేది కాదని, తెలంగాణ ప్రజలు సహించినా ప్రకృతి మాత్రం సహించలేకపోయిందనీ, అందుకే సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాళేశ్వరం పిల్లర్లు కుంగిపోయేలా చేసి, ప్రజలకు నిజాలను వెల్లడి చేసిందని బండి సుధాకర్ అన్నారు. ప్రపంచస్థాయి ప్రాజెక్టు అని ఎంతో గొప్పగా చెప్పుకున్న కాళేశ్వరం... ఇవాళ కేసీఆర్ కుటుంబం చేసిన ద్రోహానికి స్మారక చిహ్నంగా మిగిలిపోయిందన్నారు. కాళేశ్వరం కుంభకోణానికి బాధ్యత వహిస్తూ కేసీఆర్, హరీశ్ రావులు వెంటనే తమ పదవులకు రాజీనామాలు చేసి, అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. కాళేశ్వరం అవినీతిలో బీఆర్ఎస్ ను బీజేపీ కాపాడుతున్నదని, ఇవి రహస్య మిత్రులని, అవినీతి వ్యవహారాల్లో ఒకరికొకరు సహకరించుకుంటున్నాయని, ఈ నిజాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకోవాలని బండి సుధాకర్ కోరారు.

# గీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ

**కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలుఅభినందనీయం-ఇంటికన్నె గౌడ కులస్తులు బొందయ్య గౌడ్ కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేత**




**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.01, తరంగాలు:** బాధిత కుటుంబాలను గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శించి, బియ్యం అందజేశారు. కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గంధసిరి బొందయ్య గౌడ్ అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి బొందయ్య గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అందుబాటులో లేకున్నా గౌడ కులస్తుల చేత ఒక క్వింటా బియ్యం వారి కుటుంబానికి అందజేశారు. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు పెద్దలు మాట్లాడుతూ..ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధసిరి మల్లేష్, దొమ్మాటి శ్రీకాంత్,గంద సిరి అనిల్ కుమార్, పవన్ కుమార్,నల్ల మాస సందీప్,చిర్ర సాయి,చిర్ర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కాంగ్రెస్ పార్టీతోనే బలహీన వర్గాలకు సామాజిక న్యాయం..





**-ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్**

**ఐనవోలు, సెప్టెంబర్ 01,తరంగాలు :** కాంగ్రెస్ పార్టీతోనే బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ అన్నారు.అసెంబ్లీ సమావేశాలలో స్థానిక సంస్థ గత ఎన్నికలలో 50శాతం రిజర్వేషన్ పరిమితి ఎత్తివేస్తూ బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి ఆమోదిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఐనవోలు మండల కేంద్రంలో టపాసులు పేల్చి, ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.
అనంతరం ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం అనేది కాంగ్రెస్ తీసుకున్న చరిత్ర ఆత్మక నిర్ణయం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ప్రజలకు జనాభా దామాషా ప్రకారం సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉన్నతమైన ఆలోచన అన్నారు.అసెంబ్లీలో 42శాతం రిజర్వేషన్ కల్పించడం కొరకు శాసనసభలో ఆమోదించడం ఒక చేరిత్రాత్మక గట్టమని, బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు.బీసీ వర్గాల ఆశయం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని నిరూపితమైందన్నారు.ఇది మాటలు చెప్పే ప్రభుత్వ కాదు చేతలు చేసి చూపెట్టే ప్రభుత్వం అని,బిజెపి నాయకులు మీకు దమ్ము ధైర్యం ఉంటే అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును కేంద్రంలో మీరు చిత్తశు ద్ధితో ఆమోదిస్తే బీసీలకు న్యాయం చేసినట్టు అవుతుందన్నారు. తద్వారా బీసీలకు సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా న్యాయం జరుగుతుంది. బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీ పరంగా అభివృద్ధి చెందారు తప్ప ఏ పార్టీల ద్వారా అభివృద్ధికి నోచుకోలేదు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రయోజనం జరుగుతుందని,బీసీ బిల్లు 42 శాతానికి ఆమోదం తెలిపిన సందర్భంగా రాహుల్ గాంధీ కి, మల్లికార్జున మల్లికార్జున కార్గే కి, శ్రీ మీనాక్షి నటరాజన్ కి,సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి అంతటికి, స్థానిక ఎమ్మెల్యే సీకేఆర్ నాగరాజుకి బీసీల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న స్థానిక ఎలక్షన్లలో ఓటు హక్కు రూపకంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, బీసీ ప్రజలు,సోషల్ మీడియా మిత్రులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే బాక్స్ సెట్ పంపిణి





**-శ్రీ విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి**

**తొర్రూర్, సెప్టెంబర్ 01,తరంగాలు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చెర్లపాలెం గ్రామంలో గణపతి పండుగ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎస్సి కాలనీ లో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేశారు.
ఈ కార్యక్రమంలో తొర్రూర్ మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, తొర్రూర్ టౌన్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,లి మండల పార్టీ నాయకులు గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలు వేరు సాయి గౌడ్, ఐత రవి, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, గారే నరేష్, ఐత జంపి, పిరని రాజు, ఎండీ యకూబ్, రమాకాంత్, గుండె రాకేష్,స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతి రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పెరటి మురళి కృష్ణ రెడ్డి, ఎద్దు ఐలయ్య, దర్శనల మహేందర్, లక్క మహేందర్, అన్నారపు రాములు, బందు సమ్మయ్య, సముద్రాల చెన్నమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూస్, టై, బిల్ట్ లు,టీ షర్ట్స్ లు పంపిణి

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**










**రాయపర్తి, సెప్టెంబర్ 01,తరంగాలు :** ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను పంపిణి చేశారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల పరిధిలోని జయరాం తండా (ఎస్), కోలన్ పల్లి, జగన్నాధపల్లి గ్రామం కొత్త తండా గ్రామాలలోని సుమారు 600 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలు వేరు సాయి గౌడ్, ఐత రవి, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, గారే నరేష్, ఐత జంపి, పిరని రాజు, ఎండీ యకూబ్, రమాకాంత్, గుండె రాకేష్,
స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ బానోత్ రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, పార్టీ ముఖ్య నాయకులు జగన్, గుగులోత్ గౌస్ నాయక్, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కళోత్సవ్ ప్రథమ స్థానం సాధించిన కట్రాల విద్యార్థులు

**టుడే విజువల్ ఆర్ట్స్ లో సనా గ్రూప్ ప్రథమ స్థానం**





**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 01,తరంగాలు:** జే ఎస్ ఏం పాఠశాల వరంగల్ లో సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి కళోత్సవ్ -2025 పోటీలు -జడ్.పి.హెచ్.ఎస్ కట్రాల విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని, అతున్నత నైపుణ్యాన్ని ప్రదర్శించి, జిల్లాస్థాయిలో 'మైమ్' విభాగంలో ఎస్కే సన, త్రీడీ విజువల్ ఆర్ట్స్ విభాగంలో ఎస్కే సమీరా, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ డోర్ లో ఎండి ఫ్రెండ్ ద్వితీయ స్థానం పొందారు. వీరికి గైడ్ టీచర్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ మాధవి వ్యవహరించారు . జిల్లా విదాశాఖాధికారి చేతుల మీదుగా గెలచిన విజేతలు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందుకున్నారు .గెలిచిన విదార్థులు' రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు . ఈ సందర్భముగా విజేతలుగా బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామునూరు శ్రీధర్, ఉపాధాయినీ-ఉపాధ్యాయులు అభినందించారు .

# భక్తి తోనే మోక్షం అధ్యాత్మికతో విశ్వశాంతి

**108 రకాలతో వినాయకుడికి నైవేద్యం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**సత్యం ఇనిస్టిట్యూట్ లో ఘనంగా నవరత్రోత్సవాలు**




**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 01,తరంగాలు :** భక్తి మార్గంతోనే మోక్షం ప్రాప్తిస్తుందనీ,ఆధ్యాత్మికతో విశ్వశాంతి చేకూరుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. వరంగల్ లోని సత్యం కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం గణనాథునికి 108 రకాల ఫల, పిండి పదార్థాలతో నైవేద్యాలు సమర్పించారు. సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థల అధినేత, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తే సకల కోరికలు నెరవేరుతాయని అన్నారు. గత 24 సంవత్సరాల నుండి తమ సంస్థలో నవరాత్రి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలంతా స్వామివారి కృపతో సుఖ సంతోషాలతో ఉండాలని రవికుమార్ ఆకాంక్షించారు.ఆరోగ్యమే మహా భాగ్యమని ప్రతీ ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించి ఆయురారోగ్యాలతో ఉండాలనే ఉద్దేశ్యం తో వారి డ్రై ఫ్రూట్స్ గణపతిని ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. గణపతి వేడుకలు ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి ఆకాక్షించారు.

# కిరాణా షాప్, చికెన్ సెంటర్ ను ప్రారంభించిన బి.ఆర్.ఎస్ నాయకులు





**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 0 1, తరంగాలు:** కేసముద్ర మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం స్టేషన్ బ్రహ్మంగారి గుడి తండా మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న బాదావత్ గణేష్ కు చెందిన జ్యోతి కిరణం షాప్ ను నూతనంగా ఏర్పాటు చేసుకున్న తేజావత్ పవన్, అశోక్ చికెన్ సెంటర్ షాప్ ను బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, ధనసరి పి ఏ సి ఎస్ సింగల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు హరి నాయక్, ముఖ్య అతిథులుగా పాల్గొని షాపులను ప్రారంభించడం జరిగింది. అనంతరం నీలం దుర్గేష్ , రావుల శ్రీనాథ్ రెడ్డి షాపుల యజమానులను గణేష్ మరియు పవన్ ను అభినందిస్తూ దినదినం అభివృద్ధి చెందుతూ కష్టమర్లను ఆకట్టుకుంటూ అందరి మనసులో గెలుచుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని అంచలంచలుగా ఎదుగుతూ అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ బాలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ రఫీ, తరాల వీరేష్ యాదవ్, బోడ విక్కి, బానోత్ వెంకన్న, గొల్లపల్లి రాజేష్, భానోత్ శంకర్, కిషన్, డోజర్ వెంకన్న, తండా పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.




# ఉస్తాద్ భగత్ సింగ్ ఫుల్ మీల్స్ రెడీ..

## బర్త్ డే సందర్భంగా ప్రత్యేక పోస్టర్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం తన రాజకీయ బాధ్యతలతో పాటు సినిమాలపై కూడా పూర్తి ఫోకస్ పెట్టారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా, తన కమిట్ అయిన సినిమాలకు సమయం కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో చాలా కాలంగా వేచిచూస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ మళ్లీ ప్రారంభమైంది. ఈ సినిమాను హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. 2023లోనే సినిమా ప్రారంభమై, కొన్ని షెడ్యూల్స్ పూర్తయ్యాయి. అయితే ఎన్నికల నేపథ్యంతో చిత్రానికి బ్రేక్ పడింది. ఇటీవల తిరిగి షూటింగ్ ప్రారంభం కాగా, చిత్రీకరణ శరవేగంగా జరుగుతుంది.అయితే ఈ మూవీ కథను రాజకీయ నేపథ్యంతో సిద్ధం చేసి, అప్పటి ఎన్నికల వాతావరణానికి అనుగుణంగా రూపొందించారు. పవన్ కళ్యాణ్ రాజకీయ సందేశాలను, ప్రజలలో ఆవశ్యకంగా పంచాలనుకున్న విషయాలను ఈ చిత్రంలో ప్రస్తావించేందుకు దర్శకుడు ప్రణాళిక వేసినట్లు సమాచారం. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రభుత్వంలో ఉన్నందున, అతడి బాధ్యతలతో సమన్వయం కోసం, కథను పూర్తిగా మళ్లీ డిజైన్ చేశారని సమాచారం. రాజకీయ డైలాగులు, ఎన్నికల నేపథ్యంలో ఉన్న సీన్లను తొలగించి, ప్రేక్షకులను ఆకట్టుకునే ఇంట్రెస్టింగ్ సీన్లను చేర్చినట్టు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ తమ్ముడు, ఖుషి రోజులను గుర్తు చేసే విధంగా యంగ్ లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని స్టిల్స్, లుక్స్ చూసిన అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. తాజాగా పవన్ కళ్యాణ్ బర్త్ డే సందర్భంగా పోస్టర్ విడుదల చేశారు. ఇందులో పవన్ కళ్యాణ్ లుక్ అభిమానులని ఆకట్టుకుంటుంది. ఏదో పాటలోని స్టిల్ ఇది కాగా, ఇది ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది. ఈ పోస్టర్‌ని తెగ వైరల్ చేస్తున్నారు. ఇక పవన్ నటించిన "ఓజీ" సెప్టెంబర్ 25, 2025న విడుదలవుతుండగా, "ఉస్తాద్ భగత్ సింగ్" సినిమాను 2026 సమ్మర్ కి విడుదల చేయాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.



# అనుష్క సరోజ 2 చేయాలని చెప్పిందట..

# ఇంతకీ క్రిష్ ప్లాన్ ఏంటో మరి..?

స్టార్ హీరోయిన్ అనుష్కా శెట్టి నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో తెలిసిందే. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సూపర్ పాపులారిటీ సంపాదించుకుంది స్వీటీ. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసే ఈ బెంగళూరు సుందరి తాజాగా ఘాటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నవిషయం తెలిసిందే.క్రిష్ దర్శకత్వం వహించిన ఈ మూవీ సెప్టెంబర్ 5న తెలుగు, తమిళంతోపాటు పలు భాషల్లో విడుదల కానుంది. కాగా వేదం సినిమా తర్వాత క్రిష్, అనుష్క కాంబోలో వస్తున్న రెండో సినిమా కావడంతో ఘాటిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. అయితే వేదం సినిమాలో అనుష్కా శెట్టి పోషించిన సరోజ పాత్రకు ఏ స్థాయిలో గుర్తింపు వచ్చిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా కాలంగా అనుష్క, తాను ఓ ఎక్జయిటింగ్ ప్రాజెక్టుపై పనిచేయాలనుకుంటున్నామని చెప్పాడు క్రిష్. అంతేకాదు అనుష్క తనకు సరోజ 2 సినిమా చేయాలని కూడా సూచించిందని చెప్పాడు క్రిష్.నిజంగా ఈ ఐకానిక్ రోల్‌ను సిల్వర్ స్క్రీన్‌పై ప్రజెంట్ చేస్తే ప్రేక్షకులకు థ్రిల్ అందించడం పక్కా అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి రాబోయే రోజుల్లో అనుష్క సలహాను క్రిష్ సీరియస్‌గా తీసుకుని సరోజ 2ను సెట్స్‌పైకి తీసుకెళ్తాడా..? లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఈ క్రేజీ కాంబో రిపీట్ అయితే మాత్రం బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కావడం గ్యారంటీ అని అప్పుడు చర్చించుకుంటున్నారు సినీ జనాలు .యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఘాటి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో విక్రం ప్రభు, చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ఎన్టీఆర్ డ్రాగన్‌లో రుక్మిణీ..

## అఫీషియల్‌గా ప్రకటించిన మేకర్స్

ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కన్నడ భామల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రష్మిక మందానా బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతుంటే, నభా నటేష్, శ్రద్ధా శ్రీనాథ్ లాంటి యాక్ట్రెస్‌లు కాస్త వెనకబడ్డారు. ఇక ఆషిక రంగనాథ్‌కు తెలుగులో అవకాశాలు వచ్చిన హిట్ దక్కించుకోలేకపోయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ 'విశ్వంభర' మీదే ఉన్నాయి. ఇక ఈ పోటీలో మరో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ చేరింది. 2019లో 'బీర్బల్' సినిమాతో కన్నడలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీకి నిజమైన గుర్తింపు మాత్రం 2023లో వచ్చిన క్లాసిక్ లవ్‌స్టోరి 'సప్త సాగరాలు దాటి' తో వచ్చింది. ఇందులో ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్, క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్‌ను పూర్తిగా మలిచేసింది.ఈ సినిమా నాకు రెండో జీవితాన్ని ఇచ్చింది. ఒక దశలో నటిగా నేను సెట్ అవుతానా లేదా అనే డైలమాలో ఉన్నాను. కానీ 'సప్త సాగరాలు దాటి' వల్ల నా జీవితం మారిపోయింది," అని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పింది.రుక్మిణీ వసంత్ తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయినప్పటికీ, రుక్మిణీకి అవకాశాలు మాత్రం తగ్గలేదు.ఈ బ్యూటీ ఇప్పుడు ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీ 'డ్రాగన్' లో హీరోయిన్‌గా నటిస్తోంది. కొద్ది రోజులుగా ఈ విషయంకి సంబంధించి ప్రచారాలు జరుగుతుండగా, తాజాగా ఈ విషయాన్ని మదరాసి చిత్ర నిర్మాత ఎన్వీ ప్రసాద్ కన్‌ఫాం చేశారు.సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఎన్వీ ప్రసాద్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ చిత్రానికి ఆమె రూ. 1.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటోందన్న టాక్ ఫిలింనగర్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉండడం, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడంతో, ఆమె అడిగినంత రెమ్యునరేషన్‌కు మేకర్స్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాగా, తమిళ స్టార్ శివకార్తికేయన్ సరసన 'మదరాసి' అనే చిత్రంలో నటించిన రుక్మిణీ, కాంతార 2 చిత్రంలో కూడా నటిస్తుంది. అలానే టాక్సిక్‌లోను ఈ ముద్దుగుమ్మ కథానాయికగా నటిస్తుంది. చూస్తుంటే రానున్న రోజులలో ఈ ముద్దుగుమ్మ హవా ఓ రేంజ్‌లో ఉండనుందని అర్థమవుతుంది.



# అదిరేటి డ్రెస్‌లో అదిరిపోయిన రాములమ్మ..

## చూపు తిప్పుకోవడం కష్టమే!

అందాల ముద్దుగుమ్మ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. యాంకర్‌గా రాణివ్వడమే కాకుండా, పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది.పటాస్ కామెడీ షోతో తెలుగు అభిమానులకు పరిచయమైన ఈ చిన్నది, తన కామెడీ, పంచ్ డైలాగ్స్, అల్లరితో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా ఏ షోలనైనా సరే ఈ చిన్నది చేసే సందడి మాములుగా ఉండదు. లేదు. తన దైన తీరులో కామెడీ పండిస్తూ అందరినీ ఆకట్టుకుంటుంది.పటాస్‌తో ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తెలుగు బిగ్గెస్ట్ రియాల్టీ షో బిగ్ బాస్‌కు వెళ్లి తన కంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తన ఆటతీరు, మాటతీరుతో ఎంతో మంది అభిమానులను కూడగట్టుకుంది. అంతే కాకుండా ఈ బ్యూటీ రన్నర్‌గా నిలిచిన విషయం తెలిసిందే.ఇక టాలీవుడ్ టాప్ మోస్ట్ యాంకర్లలో ఈ బ్యూటీ ఒకరు. ప్రస్తుతం వరసగా షోలు చేస్తూ బిజీ బిజీగా గడిపేస్తుంది. స్టార్ మా వరస షోలకు యాంకర్‌గా చేస్తూ తన సత్తా చాటుతుంది. అంతే కాకుండా, బిగ్ బాస్ అగ్నీ పరీక్ష కార్యక్రమానికి హెూస్ట్ గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, స్టైలిష్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**